





మంగళవారం 28-4-2026 పేజీలు : 10

# బాలల భద్రత, రక్షణ సంక్షేమంపై
# జిల్లా అగ్రగామిగా నిలవాలి కలెక్టర్



- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి -జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు
-బాలల హక్కుల దర్శిని ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ-బాలల హక్కుల సంరక్షణ పోస్టర్స్ ఆవిష్కరణ
- మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారంలో కలెక్టర్ వెల్లడి
-కౌన్సిలర్స్, యూత్ వెల్ఫేర్ అందించిన స్పోర్ట్స్ కిట్స్ క్రీడాకారులకు అందజేత

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 :
బాలల భద్రత, రక్షణ సంక్షేమంలో జిల్లా అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులను ఆదేశించారు . బాలల భద్రత ఢ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పురస్కరిం చుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంక్షేమ శాఖ, పోలీస్ ఆధ్వర్యంలో యువతకు సంరక్షణ అనంతరం మద్దతు “ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (జజX'ం) నుండి బయటకు వచ్చే 18 సంవత్సరాలు పై బడిన యువతకు మార్గదర్శనం, నివాసం, నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధి అవకాశాల కల్పన అనే కార్యక్రమం నిర్వహించారు.

2 లో..

## ధరల సెగ..
## బంకుల వద్ద బారులు

- నర్సాపూర్‌లో నిండుకుంటున్న నిల్వలు
రంగంలోకి పోలీసులు



నర్సాపూర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): పెట్రోల్, డీజిల్ ధరలు ఈనెల 29 నుంచి లీటరుకు రూ. 15 నుంచి 20 వరకు పెరుగుతున్నాయనే వదంతులు నర్సాపూర్ పట్టణంలో కలకలం రేపాయి. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని నమ్మి వాహనదారులు సోమవారం బంకుల వద్ద భారీగా బారులు తీరారు. ముందస్తు జాగ్రత్తగా ట్యాంకులు ఫుల్ చేయించుకోవడమే కాకుండా.. బాటిళ్లు, వాటర్ టిన్నుల్లోనూ ఇంధనాన్ని నింపుకోవడంతో రద్దీ పెరిగింది.

మిగతా 8లో...

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్నంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు,...




# ప్రజా సమస్యల పరిష్కారమే
# పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం

చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తాంద
జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మిగతా 7లో...

### వేగవంతంగా ధాన్యం
## కొనుగోలు ప్రక్రియ

- నిరంతర పర్యవేక్షణ అవసరం
- కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మిగతా 9లో...

# సెన్సస్ 2027 విధుల కేటాయింపులో అవకతవకలు సరిచేయాలి టీఎస్ యూటీఫ్





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** సెన్సస్--2027 కార్యక్రమానికి సంబంధించి విధుల కేటాయింపులో జరుగుతున్న అవకతవకలను తక్షణమే సరిచేయాలని టీఎస్ యూటీఫ్ మండల అధ్యక్షుడు ఏసుదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ అన్నారు. సోమవారం వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ...మండలంలో మూడు విడుతలుగా కొనసాగుతున్న సెన్సస్ శిక్షణలో ఉపాధ్యాయులను సూపర్వైజర్, ఎనుమరేటర్ విధులకు ఎలాంటి స్పష్టమైన ప్రాతిపదిక లేకుండా ఇష్టారీతిగా నియమిస్తున్నారని సంఘం తీవ్రంగా ఆక్షేపించిందన్నారు.విధులు కేటాయించిన అనంతరం కూడా శిక్షణకు ముందు రోజు జాబితాలను మార్చడం అనేది అనుచితమని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను పక్కనబెట్టి, కొందరికి అనుకూలంగా నియామకాలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా విధుల కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఖేడ్‌లో తహశీల్దార్ కార్యాలయంలో జనగణనపై అవగాహన

### - ఆన్లైన్లో స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న తహశీల్దార్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన (స్వయంగా జనగణన నమోదు) విధానంపై నారాయణఖేడ్ తహశీల్దార్ కార్యాలయంలో సెన్సస్ ఛార్జ్ అధికారిణి, తహశీల్దార్ హసీనా బేగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆన్లైన్ ద్వారాస్వయంగా జనగణన నమోదులో తమ వివరాలను నమోదు చేసుకొని అవగాన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ప్రజలు వెబ్‌సైట్ ద్వారా సులభంగా తమ గృహ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.స్వయంగా జనగణన నమోదు విధానం ద్వారా సమయం ఆదా అవడంతో పాటు జనగణన ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగుతుందని, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అలాగే ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శ్రీనివాస్, ఉప తహశీల్దార్ రాజు పాటిల్, ఆర్ఐ మాధవ రెడ్డి, సిబ్బంది శ్రీకాంత్, ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా జిఆర్. మధుసూదన్ రెడ్డి



**అందోలు, ఎప్రిల్27, (ప్రజాజ్యోతి):** జోగిపేట లయన్స్ క్లబ్ 2026--27 సంవత్సరానికి గాను నూతన కమిటీ అధ్యక్షునిగా జిఆర్. మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి జోగిపేటలోని లయన్స్ క్లబ్ భవనంలో సీనియర్ సభ్యుడు ఎస్.నారాయణరెడ్డి ఎలక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించగా, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఎస్.రవీందర్ గౌడ్ పర్యవేక్షణలో క్లబ్ అధ్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోగిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా జీఆర్.మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శిగా మున్నూరు మల్లేశం, కొశాధికారిగా గడ్డమీది సంతోష్ కుమార్‌లను ఏకగ్రీవంగా సభ్యులంతా ఎన్నుకున్నారు. జూలై 1వ తేదీ నుంచి నూతన కమిటీ ఆధ్వర్యంలో క్లబ్ సేవా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు సభ్యులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, అభినందనలను తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు త్వరలో (ఇన్‌స్టాలేషన్ నైట్) ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని సభ్యులు తెలిపారు. ఈ సమావేశానికి హోస్ట్‌గా ఎం.పద్మనాభరెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ డాక్టర్ కే. అనంతరెడ్డి, జిల్లా చైర్పర్సన్ ఆకుల.రాంబాబు, మాజీ అధ్యక్షులు హరినారాయణ వర్మ, మాణిక్‌రెడ్డి, సభ్యులు జాన్‌పాల్, కొత్త శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విజ్ఞాపన



**రాయికోడ్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** గోవును జాతీయ జంతువుగా ప్రకటించి,గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని గ్రామ పెద్దలు, యువకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో విజ్ఞాపన పత్రం సమర్పించారు.సకల దేవత స్వరూపంగా భావించే గోమాత పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న శాంతియుత గోఆరాధన ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి గ్రామస్థుల సంతకాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.ఈ పత్రాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కాపల్లి భూలక్ష్మి దేవి జాతరలో భూపాల్ రెడ్డి పట్టు వస్త్రాల సమర్పణ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భూలక్ష్మి దేవి వార్షిక జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జాతరలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భూలక్ష్మి అమ్మవారి కృపతో తుర్కాపల్లి గ్రామంతో పాటు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుర్కాపల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి పరమేష్, నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

# తోగర్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండా ఆవిష్కరించిన ఎర్రోళ్ల రవి



**కొండాపూర్ ప్రజా జ్యోతిః** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను తోగర్ పల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేస్తూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.

# పటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నాయకులు


### మాద్రి పృథ్వీరాజ్



పటాన్‌చెరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు కే సత్యనారాయణ గారు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు గూడెం మధు గారు, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ గారు, గడీల శ్రీకాంత్ గారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, 26 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకే అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజల ఆశయాలకు అనుగుణంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు.గత 26 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలతోనే ఉంటూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలిచే పార్టీగా కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, కార్మికుల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు.అలాగే పార్టీ ఆశయాలను గ్రామ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రజలతో నిరంతర అనుబంధం కొనసాగించడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గారు, నర్రా భిక్షపతి గారు, తొంట అంజయ్య గారు, కోమరగూడెం వెంకటేష్ గారు, సురేందర్ గారు, ధనరాజ్ గౌడ్ గారు, గుండమొల్ల రాజు గారు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు మరియు వీ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు ఆసరాగా కళ్యాణ లక్ష్మి

**-చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 : కళ్యాణ లక్ష్మి చెక్కులు నిరుపేదలకు ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారం హవేలీ ఘనపూర్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రోహిత్ రావు 65 మంది లబ్ధిదారుల చెక్కుల పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా "కళ్యాణ లక్ష్మి" పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరై అర్హులైన పేద కుటుంబాల యువతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అమ్మాయిల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది కుటుంబాలు లాభపడుతున్నాయని అన్నారు. అలాగే, సమాజంలో అమ్మాయిల పట్ల గౌరవం పెరగడానికి, బాల్య వివాహాలు తగ్గడానికి కూడా ఈ పథకం దోహదపడుతోందని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక గోమాత

# గోమాత సంరక్షణ కోసం భారీ ర్యాలీ

**గో సంరక్షణపై అధికారులకు విజ్ఞప్తి**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** వెల్దుర్తి పట్టణంలో గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గోమాత రక్షణ కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. గో సంరక్షణపై స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ గోమాతను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గోవులను పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, గో సంరక్షణ ద్వారా సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే గోమాతకు ప్రత్యేక గౌరవం కల్పిస్తూ జాతీయ మాతగా ప్రకటించాలని తమ డిమాండ్‌ను వ్యక్తం చేశారు. ఈ ర్యాలీకి పట్టణ ప్రజలు విశేషంగా స్పందించి గో సంరక్షణకు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్ తో పాటు గో సంరక్షణ సమితి సభ్యులు కర్రె వెంకటేశం, కోదండ శేఖర్, నవీన్, టైలర్ పోచయ్య, గోనేష్, శ్రీధర్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ పెండింగ్ పిఎఫ్, ఇఎస్ఐ వెంటనే జమచేయాలి

- ఎండల నేపథ్యంలో ఒక్క పూట పని చేయించాలి
- -కార్మికులకు సబ్బులు, నూనెలు, యూనిఫామ్, సేఫ్టీ సౌకర్యాలు కల్పించాలి
- మున్సిపల్ ముందు సిఐటియూ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి
- కలెక్టర్ వెంటనే వివరాలు ఇవ్వాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు



**జహీరాబాద్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి న్యూస్):** మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జీ.సాయిలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించా లని, ఇప్పటి నుండి అయినా ప్రతి నెలా చెల్లించాలని, లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని అవసరమైతే సమ్మెకు దిగుతామని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ పెండింగ్లో ఉండటం మూలంగా కార్మికుల పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని, మనోవేదన గురవు తున్నారని తక్షణమే ఈ సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికులకు రావాల్సిన సబులు నూనెలు యూనిఫామ్ షూస్ తదితర సౌకర్యాలు కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఎండలు మండుతున్న తరుణంలో ఒక్క పూట డ్యూటీలను అమలు చేయాలని కోరారు. కలెక్టర్ వెంటనే వివరాలు ఇవ్వాలని, పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, నాయకులు లక్ష్మీ, విఠల్, అశోక్, సిద్దమ్మ, సందీప్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**జహీరాబాద్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి న్యూస్):** సోమవారం జహీరాబాద్ పట్టణం ఐబీ గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం,బీఆర్ఎస్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు గార్ల ఆధ్వర్యంలో గులాబీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యమ గడ్డపై ఉదయించిన సూర్యుడిలా, తెలంగాణను అభివృద్ధి బాటలో నడిపించే ధ్రువతారగా బీఆర్ఎస్ నిలుస్తోంది. సంక్షేమమే ఊపిరిగా, అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసి రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది. దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం,"రైతే రాజు"అన్న నినాదంతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీకి హృదయ పూర్వక ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు యాకూబ్, అబ్దుల్లా, గౌస్ గౌరీ, మజ్జిగ విశ్వేశ్వర్,ప్రవీణ్, జాకీర్, దీపక్, మహిపాల్, పాండు, నాయకులు పురుషోత్తం రెడ్డి, దత్తాత్రి, నసీర్, చౌహాన్ రవి కుమార్, అక్బర్, మహమ్మద్ అలీ,ముత్యాల శివ కుమార్, శివకుమార్ స్వామి, అఫ్సర్ మొహియుద్దీన్, గణేష్, ఆర్ సుభాష్, చంద్రయ్య, ఇస్సాం, హాశం,నరసింహ రెడ్డి, అలీం, జహీరాబాద్ మండలం సర్పంచులు దాసరి మచ్చేందర్ ( హోతి బి)వల్లా శ్రీనివాస్ రెడ్డి (అల్గోల్),మోహన్ రాథోడ్( శేఖపూర్ తాండా), శ్రీనివాస్ (బుచినెల్లి) రాథోడ్ భీమ్ రావు నాయక్ ( హుగ్గెల్లి తాండా),హుగ్గెల్లి మాజీ ఎంపీటీసీ రాములు, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్,నవీన్ తేజ ,గంట శ్రీనివాస్,విజయ్ రాథోడ్,ప్రసాద్, రాజు, నరేష్, నాగేష్, కమలాకర్, శ్రీనివాస్, రమేష్, తదితరులు ఝరాసంఘం మండలం నాయకులు నరసింహా గౌడ్ ,వెంకట్ రెడ్డి, సీ హెచ్ నాగన్న, సయ్యద్, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాజ్, నాగేందర్ శశి వర్ధన్ రెడ్డి, రాజు, తదితరులు మొగుడం పల్లి మండలంలి సర్పంచ్ లు నాగిశెట్టి (ఇప్పెపల్లి),సుదర్శన్ రెడ్డి ( గుడుపల్లి),మాజీ సర్పంచ్ సురేష్, ఈశ్వర్ రెడ్డి,నాయకులు నరసింహా రెడ్డి,చందర్ నాయక్, తదితరులు న్యాల్కల్ మండలం సర్పంచ్ లు ప్రవీణ్ ( హద్నూర్), అశోక్ పాటిల్ (ఇబ్రహీం పూర్), మాజీ సర్పంచ్ మారుతి, నాగేష్, మహేష్, రమేష్, తదితరులు బిఆర్ఎస్వీ నాయకులు ఓంకార్ మడవాళ్, ఫయాజ్, ఇక్బాల్, సుధీర్, ముబీన్, ఇంజిమాం, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 3.50 కోట్లతో నిర్మించిన 'కాకతీయ నగర్ థీమ్ పార్క్' ప్రారంభం



**రామచంద్రపురం:** నగర జీవనంలో ప్రజలకు మానసిక ఉల్లాసాన్ని అందించడమే లక్ష్యంగా రామచంద్రపురంలో నూతనంగా నిర్మించిన కాకతీయ నగర్ థీమ్ పార్కును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేష్ ప్రత్యేక చొరవతో, ఎవీజీనా నిధులు సుమారు 3.50 కోట్ల రూపాయలతో ఈ పార్కును అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీజన గారు ఈ పార్కును ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం పార్కులోని వసతులను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బిజీ లైఫ్ స్టైల్లో ప్రజలకు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభించడంలో పార్కులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కాకతీయ నగర్ వాసులు ఈ చక్కని సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాలల భద్రత, రక్షణ సంక్షేమం పై జిల్లా అగ్రగామిగా నిలవాలి కలెక్టర్

-యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి -జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

-బాలల హక్కుల దర్శిని ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ-బాలల హక్కుల సంరక్షణ పోస్టర్స్ ఆవిష్కరణ

-మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారంలో కలెక్టర్ వెల్లడి

-కౌన్సిలర్స్, యూత్ వెల్ఫేర్ అందించిన స్పోర్ట్స్ కిట్స్ క్రీడాకారులకు అందజేత







**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 :** బాలల భద్రత, రక్షణ సంక్షేమంలో జిల్లా అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు . బాలల భద్రత ఒ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పురస్కరిం చుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంక్షేమ శాఖ, పోలీస్ ఆధ్వర్యంలో యువతకు సంరక్షణ అనంతరం మద్దతు " చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (జజ×'ం) నుండి బయటకు వచ్చే 18 సంవత్సరాలు పై బడిన యువతకు మార్గదర్శనం, నివాసం, నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధి అవకాశాల కల్పన అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ బాలల హక్కుల దర్శని ఎగ్జిబిషన్ ని ప్రారంభించి, అనంతరం పరిశీలించారు. బాలల సంరక్షణ భద్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలల భద్రత సంరక్షణ మరియు మత్తు పదార్థాల నివారణ పై జిల్లాను అగ్రగామిగా నిలపాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వ యంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చా రు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపు తోందని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను చరవాణిలకు దూరంగా పెట్టాలని , ఈ సంక్షేమ వారంలో మున్సిపాలిటీలో. వార్డులలో గ్రామాలలో ఈ కార్యక్రమం పటిష్టంగా నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు మాట్లాడుతూ పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంలో పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని-యువత చెడు వ్యసనాలతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. బాలికలు చిన్నారులపై ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ భద్రత అనేది మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. పురాతన కాలంలో ఉమ్మడి కుటుంబాలలో అమ్మమ్మలు తాతయ్యలు చిన్నపిల్లలకు చేదోడుగా ఉంటూ మంచి చెడు బోధించేవారని తద్వారా సరైన అవగాహనలో క్రమశిక్షణ గల జీవన శైలిలో మేమందరం పెరిగి ఇప్పుడు మీ ముందు మాట్లాడుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో భిన్నమైన మార్పులు కనబడుతున్నాయని తల్లి తండ్రులు ఇరువురు ఉద్యోగ బాధ్యతలలో ఉండి పిల్లల సంరక్షణలోవెనుకబాటుతనం కనపడుతుందని తద్వారా వారి జీవితాలలో ఒడిదుడుకులు ఏర్పడుతు న్నాయి అన్నారు. తప్పనిసరి గా తల్లిదండ్రులు పిల్లల సంరక్షణ విషయంలో వారికి సమయం కేటాయించి,మంచి విషయాలు బోధించి క్రమశిక్షణగా పెంచి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం బాలల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలెక్టర్, ఎస్పీ ముచ్చటించారు వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున బాలల సంరక్షణ కేంద్రంలో అన్ని రకాల వసతులు కల్పించడం జరుగుతుందని మీరు మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలల సంరక్షణ కేంద్రంలో బాల్య వివాహం పై చిన్నారుల నృత్య ప్రదర్శనతో అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడలపై ఆసక్తి చూపుతున్న బాలికలకు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ఆర్టీసీ డిఎం సురేఖ, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్జీవో సునీత, సంబంధిత అంగన్వాడి, సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# భారతీయ రాష్ట్ర సమితి టబీఆర్ఎస్ఊ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**బిఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో**



**కల్హే ర్. 27.ఏప్రిల్. ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండల వ్యాప్తంగా. కృష్ణపూర్. బీబీపేట్. కల్హే ర్. ఇందిరానగర్. మార్డి. మాసంపల్లి. మహాదేవపల్లి. ఖానాపూర్. లలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు గులాబీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఘనత తమ పార్టీదేనని వారు కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన పార్టీ జెండా సామాన్యుడికి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల కొరకు పుట్టిన ప్రజా కార్యక్రమాన్ని చేపట్టే ప్రజాతంత్ర పార్టీ కేవలం టిఆర్ఎస్ అని ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పార్టీ ఇచ్చిన ఘనత కేవలం డియర్ పార్టీకి ఉందని పార్టీ సాబ్ స్థాపించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఈ కార్య క్రమంలో పార్టీశ్రేణులు. పార్టీ కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు అభిమానులు తదితరులు పాల్గొన్నాయి.

# జలదృశ్యం నుండి జంతర్ మంతర్ వరకు

**ఉద్యమ జెండాకు 26ఏళ్ళు**

**నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక, సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక,**





**అల్లాదుర్గం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**అల్లాదుర్గం మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాలల్లో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నర్సింలు మాట్లాడుతూ, 26 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకే అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజల ఆశయాలకు అనుగుణంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు.గత 26 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలతోనే ఉంటూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలిచే పార్టీగా కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, కార్మికుల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు.అలాగే పార్టీ ఆశయాలను గ్రామ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రజలతో నిరంతర అనుబంధం కొనసాగించడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక,సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక,పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక,తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక,ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక..పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది ఒక్కటే నినాదం..సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి, అరాచకం తాండవం చేస్తున్న కాలంలో వినిపిస్తున్నది ఒక్కటే ఆవాజ్.."రేవంత్ పోవాలి... కేసీఆర్ రావాలి"ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతిపక్షంలోనైనాఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి, తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన బీఆర్ఎస్.పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తి మన బీఆర్ఎస్.గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదు,నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేదు.ఈ కార్యక్రమం లో మచేందర్, గంధం రవి,మాజీ ఎంపీటీసీ దశరత్మండల బి ఆర్ ఎస్ సర్పంచ్ లు మచేందర్, గంధం రవి,మాజీ ఎంపీటీసీ దశరత్ నారాయణ రెడ్డి, సత్తయ్య దుర్గయ్య,అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాధవరావు పాటిల్ కుటుంబానికి న్యాయం చేస్తాం

**- అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్, ఖేడ్ ఎమ్మెల్యే**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 27:** కంగ్టి మండలం గాజులపాడ్ గ్రామానికి చెందిన రైతు మాధవరావు పాటిల్ కుటుంబానికి న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.సోమవారం లీగల్ ఇంపార్టెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ (లిఫ్స్) సంస్థ అధ్యక్షులు భూమి సునీల్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి, సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యతో కలిసి మాధవరావు పాటిల్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. మాధవరావు పాటిల్‌కు చెందిన సుమారు 8 ఎకరాలు 25 గుంటల వ్యవసాయ భూమి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ అమలులో భాగంగా అదే గ్రామానికి చెందిన కిషన్ రావు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ అయినట్లు ఆరోపించారు.తన భూమిని తిరిగి పొందేందుకు మాధవరావు పాటిల్ గత 9 సంవత్సరాలుగా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పోరాడినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై ఆయన కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ పెద్దలతో భూమి వివాదంపై చర్చించి సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ లోపాల వల్లే ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని మండిపడ్డారు. మాధవరావు పాటిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కంగ్టి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూమి రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసవత్తరంగా రేగోడ్‌లో కుస్తీ పోటీలు

**కుస్తీ పోటీలు నిర్వహించిన పోలీస్ కృష్ణ**



**ప్రజా జ్యోతి రేగోడు (ఏప్రిల్ 27)::**
ప్రముఖ ఆధ్యాత్మిక్షేత్రమైన మండల కేంద్రంలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ, శరభాంక లింగమయ్య స్వాములవారి ఆరాధనలో భాగంగా ఉదయం రథోత్సవ కార్యక్రమం నిర్వహించగా సాయంత్రం పోలీస్ కృష్ణ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారి శివకుమార్, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.ప్రతి ఏటా జాతరలో తనవంతుగా ఏదో కార్యక్రమం చేయడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తుందని జాతరను మరింత అభివృద్ధి చేసే దిశగా తాను ఉంటానని పోలీసు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగోడు గ్రామ సర్పంచ్ పర్వీన్ చోటు మియా ,మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, యువ నాయకులు చెన్నై గారి చక్రపాణి, చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, సింధోల్ సర్పంచ్ రవి, లింగంపల్లి సర్పంచ్ ఆనందం గ్రామ పెద్దలు యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**కౌడిపల్లిలో ఘనంగా పోషణ్ పక్వాడ్ -- గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**

**- చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రదానం- పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**- జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27:**
అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆరు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని గ్రాడ్యుయేషన్ డే వేడుకగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్ ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.పోషణ్ పక్వాడ్‌లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం ప్రాముఖ్యతను అతిథులకు వివరించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు చేసిన ఆటపాటలు అందరినీ అలరించాయి.తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు.స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారులకు ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్య అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సందీప్ కుమార్ ప్రశాంత్, రమేష్ నాయక్, దేవేందర్ లక్ష్మి శరత్, బొంతమ్మ సంగప్ప ఎంపీ ఓ రామారావు, ఏఎస్ఐ ఆండాలు అంగన్వాడీ టీచర్లు ఫరీదా, కమల, నిర్మల, సుమిత్ర, రాజియా ,నిర్మల,రాజేశ్వరి , మహిళ సమైక్య రాధిక,చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక గద్దెపై గులాబీ జెండా సదాశివపేటలో రాజకీయ రచ్చ



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :.**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో జాతీయ జెండా గద్దెకు అవమానం జరిగింది. జాతి గౌరవాన్ని దశదిశలా చాటిచెప్పే జాతీయ జెండా గద్దె రాజకీయ రంగు పులుముకుంది. సదాశివపేట మునిసిపల్ పట్టణంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్వాతంత్ర గణతంత్ర దినోత్సవాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడాల్సిన చోటా బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగిరింది. దేశ గౌరవానికి చిహ్నమైన జాతీయ పతాక గద్దెను, రాజకీయ ప్రచార వేదికగా మార్చేశారూ బిఆర్ఎస్ నాయకులు.పదేళ్ల పాటు అధికారాన్ని వెలగబెట్టి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు పొందిన సీనియర్ నాయకులే ఈ పని చేయడం గమనార్హం. జాతీయ జెండా కోడ్ పట్ల కనీస అవగాహన లేకపోవడమా? లేక కావాలనే చేసిన నిర్లక్ష్యమా? అని స్థానికులు మండిపడుతున్నారు.”రాజకీయాలు పార్టీ ఆఫీసులకే పరిమితం కావాలి కానీ, దేశ గౌరవానికి ప్రతీకలైన వేదికల వరకు రావడం దురదృష్టకరం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## బాలల భద్రత, యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి

**మాదకద్రవ్యాల ముప్పుపై ప్రత్యేక అవగాహన**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:**
సమాజాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుంచి కాపాడాలని సంకల్పంతో తూప్రాన్ మండలం గణపూర్ గ్రామంలో సోమవారం చైల్డ్ సేఫ్టీ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తూప్రాన్ ఎస్సై గంగరాజు మాట్లాడుతూ బాలల హక్కులు, వారి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతపై డ్రగ్స్ కలిగించే దుష్ప్రభావాలను వివరించి, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన యువత ఎంతో కీలకమని ఆయన అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఎంపీడీవో, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది కలిసి బాలల సంక్షేమం కోసం తమ వంతు బాధ్యతను గుర్తుచేశారు.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని సంకల్పించారు.

# ఘనంగా పోలేరమ్మకు బోనాలు

**అబ్బురపరిచిన శివశక్తుల యేసయ్య బోనం విన్యాసాలు**



**ప్రజాజ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 27):**
మండల కేంద్రమైన రేగోడ్ లోతెలంగాణలోని ఏకైక మఠంగా ప్రసిద్ధి చెందిన మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ,శరభాంక లింగమయ్య జాతరలో భాగంగా చివరి రోజున పోలేరమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పోలేరుకు తొలి బోనం వెన్నెల తుల్జమ్మ ఇంటి నుంచి, కిష్టమ్మ ఇంటి నుంచి రాగ శివశక్తుల పూనకాలతో వారి విన్యాసాలు అందర్నీ అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పెద్దలు యువకులు అందరు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెలమ్మకు ఘన సన్మానం

**మెదక్ చర్చి ప్రాంగణంలో శాలువాలతో సత్కారం**



మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 : ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్ కుమార్తె వెన్నెలమ్మ సోమవారం మెదక్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా మెదక్ చర్చి ప్రాంగణంలో మెదక్ గద్దర్, మందుగుల గంగాధర్, సీనియర్ జర్నలిస్ట్ బొందుగుల నాగరాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారు గద్దర్ సాహిత్య, సాంస్కృతిక సేవలను స్మరించుకున్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్**



కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్27: రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రేవంత్ సర్కార్ పాలనలో యావత్ తెలంగాణ ప్రజలు నష్టపోతున్నారని ఇచ్చిన హామీలను విస్మరించి ఉత్తర ప్రగల్బాలు పలుకుతున్న రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల బుద్ధి చెప్పడం ఖాయమని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార్ రామ గౌడ్ అన్నారు సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కొడిపల్లిలోని జాతీయ రహదారి పక్కన గ్రామ పార్టీ అధ్యక్షుడు మంగళపర్తి సందీప్ కుమార్ నాయకులు కార్యకర్తలతో కలిసి రామా గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అలాగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు తండాలు లలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సర్పంచుల ఆధ్వర్యంలో గులాబీ జెండాలను ఎగురవేశారు ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ గా తయారుచేసిన తెలంగాణ జాతిపిత అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోల నవీన్ కుమార్ చిలుముల దుర్గారెడ్డి పార్టీ అధ్యక్షుడు మంగళపర్తి సందీప్ కుమార్ రాజశేఖర్ యూసుఫ్ సుధాకర్ రావు రమేష్ హరీష్ వడ్డే రమేష్ పాంపల్లి సర్పంచ్ యశోద బాలకృష్ణ ఉపసర్పంచ్ సత్యనారాయణ నాయకులు గాది మల్లేశం గాది వెంకటస్వామి, పెరుమళ్ళ కాడి వెంకటయ్య గాది వెంకటయ్య అంబరీ బిక్షపతి వెంకటయ్య మల్లేశం యాదగిరి సత్యనారాయణ దాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం

**చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తాం**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 : జనాభా లెక్కల స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనగణన శిక్షణ కేంద్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన జరుగుతుందిని ప్రతి ఒక్కరు తమ వివరాలను సులభంగా మీ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. లింక్ ఓపెన్ చేసి ాావశ్రీట జుఅబఎవతీఖ్ఆశీఅ (ఱూూ) ాాశీస్త్రఱఅ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, ఎంటర్ చేసి ఎవతీఱటఎ డ్రాతీశీషవవస క్లిక్ చేయాలని తెలిపారు. తదుపరి ఔవశ్రీఎశీఎవ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయో గించాలన్నారు. మొబైల్ కు వచ్చిన ూూ ఎంటర్ చేసి ఎవతీఱటఎ డ్రాతీశీషవవస క్లిక్ చేయాలని, తరువాత మనకు నచ్చిన భాషను ఎంచుకోవాలన్నారు. జిల్లా, పట్టణం,గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని అన్నారు. మొబైల్ లో ాాశీఎ్ఖఱశీఅ ఆన్ చేసి, మీ ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాలని, ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ాాతీవజఱవష ద్వారా చెక్ చేసి ాాబఎఎత్ చేయాలన్నారు. చేసిన తరువాత ఎ తో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి వస్తుందని, దానిని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ సెల్ఫ్ ఎన్యూమరేటర్ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారన్నారు. స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందామన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రజా భాగస్వామ్య కార్యక్రమం జనాభా గణన 2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జిల్లాలో స్వీయ గణన కార్యక్రమం కొనసాగుతుందని ఇందులో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పాత్రికేయులు ఈ స్వీయ గణనపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఇండ్ల జాబితా గణన, జనాభా గణన మొదటి దశ మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని, ఇంటి పరిస్థితి సౌకర్యాలు ప్రాథమిక సమాచారం సేకరించబడుతుందన్నారు. స్వీయ గణన ఆన్లైన్ పోర్టల్ ఒవ.ఎవఅంబం.గ్రశీజ.ఱఅ వెబ్సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే స్వీయ గణనలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. జనగణన వల్ల ప్రతి ఒక్కరి భవిష్యత్తు కార్యచరణ విధానాలకు ఖచ్చితమైన ఆధారం, వనరుల పంపిణీ, ప్రణాళికలు, మెరుగైన సౌకర్యాలు ప్రాంతాల అభివృద్ధితో పాటు పథకాల అమలు జనాభా గణాంకాలు ద్వారా పకడ్బందీగా అమలు జరుగుతుందన్నారు. మీ సమాచారం పూర్తిగా సురక్షితంగా, జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు. సర్వే సిబ్బందికి ఖచ్చితమైన సంపూర్ణమైన వివరాలు ఇవ్వాలని, సమగ్ర సమాచారం భవిష్యత్తులో బాగా ఉపయోగ పడుతుందని జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన కార్యక్రమం డిజిటల్ నమోదు కోసం ఎన్యూమరేటర్లను, సూపర్ వైజర్లను స నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయేది గులాబీ ప్రభుత్వమే .. బీఆర్ఎస్ నేతల ధీమా

**వెల్దుర్తిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్దుర్తి పట్టణంలో పార్టీ నాయకులు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణా ప్రజల ఆశాజ్యోతి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని వర్గాల్లో ముందుండి నడిపించిన శక్తిగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు, మహిళలు, యువత, పేదలు సహా ప్రతి వర్గానికి గణనీయమైన మేలు జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లిన పార్టీగా ప్రజల్లో విశ్వాసం సంపాదించిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రమేష్ చందర్ కమ్మరి శ్రావణ్, జెగ్గ అశోక్ గౌడ్, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 'అమరత్వం, అగ్నిపునీతం' నాడు శ్రీకాంతాచారి నేడు శంకర్ గౌడ్

**- ఆశయం వేరైనా.. ఆత్మబలిదానం ఒక్కటే- కార్మిక లోకపు కన్నీటి కెరటం 'నర్సంపేట' డ్రైవర్**

**- తెలంగాణ ఉద్యమ వీరుడిని గుర్తుకు తెచ్చిన వైనం**



**(ప్రజాజ్యోతి - నర్సాపూర్ ప్రతినిధి):** తెలంగాణ నేల మరోసారి త్యాగాల పురిటినొప్పులను అనుభవిస్తోంది. నాడు ఒకే ఒక్కడి ఆత్మబలిదానం ఢిల్లీ పీఠాన్ని కదిలించి రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేస్తే.. నేడు ఒక సామాన్య కార్మికుడి ప్రాణత్యాగం యావత్ కార్మిక లోకాన్ని ఉప్పెనలా నిలబెట్టింది. నాడు ఎల్బీ నగర్ చౌరస్తాలో నిప్పుల కొలిమిగా మారిన శ్రీకాంతాచారిని.. నిన్న వరంగల్ గడ్డపై తనను తాను అగ్నికానుకగా అర్పించుకున్న శంకర్ గౌడ్ గుర్తుకు తెచ్చారు. రూపురేఖలు వేరైనా, కాలం వేరైనా.. వారి గుండెల్లోని ఆవేదన, ఆశయం ఒక్కటేనని రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది.


**రాష్ట్ర సాధనలో 'చారి' వెలుగు.:** తెలంగాణ మలిదశ ఉద్యమం నీరసిస్తున్న తరుణంలో, 2009లో తన దేహాన్ని అగ్నికి ఆహుతి చేస్తూ శ్రీకాంతాచారి చేసిన పోరాటం ఓ చరిత్ర. "తెలంగాణ వస్తేనే మా బతుకులు బాగుపడతాయి" అని కలగన్న ఆ విద్యార్థి వీరుడు, తన ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని తెచ్చాడు. ఆనాడు ఆయన చిమ్మిన నిప్పుకణికలే ఉద్యమాన్ని మంటలుగా మార్చి, గమ్యాన్ని ముద్దాడేలా చేశాయి. నేడు రాష్ట్రం వచ్చినా, ఆ అమరుల ఆశయాలు ఎంతవరకు నెరవేరాయనే ప్రశ్న ప్రతి గొంతుకలోనూ వినిపిస్తోంది.

**హక్కుల పోరాటంలో 'గౌడ్' నిప్పుకణిక:** తాజాగా ఆర్టీసీ సమ్మెలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో మనస్తాపం చెందిన నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్, తన తోటి కార్మికుల ఆకలి బాధలు చూడలేక పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. మూడు రోజులుగా సాగిన సమ్మెలో ప్రభుత్వ నిర్వేదానికి బలైపోయిన శంకర్ గౌడ్ ఉదంతం, కార్మిక లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. శ్రీకాంతాచారి ఎలాగైతే తెలంగాణ కోసం తపించాడో.. శంకర్ గౌడ్ కార్మికుల భవిష్యత్తు కోసం, తమ హక్కుల పరిరక్షణ కోసం తనను తాను బలి తీసుకున్నాడు. నీవు మరణించలేదు శంకర్.. ప్రతి కార్మికుడి గుండె చప్పుడులో నువ్వు ఉన్నావు" అంటూ నర్సంపేట వీధులన్నీ రోదిస్తున్నాయి.

**పౌర సమాజం ఏమంటోంది:** శ్రీకాంతాచారి త్యాగంతో రాష్ట్రం సిద్ధించింది.. కానీ ఆ రాష్ట్రంలో నేడు ఒక కార్మికుడు తన హక్కుల కోసం మళ్ళీ అదే పద్ధతిలో ప్రాణత్యాగం చేయాల్సి రావడం పాలకుల వైఫల్యమేనని మేధావులు మండిపడుతున్నారు. అమరుడు శ్రీకాంతాచారి స్ఫూర్తితో సాగిన ఉద్యమ ఫలితమే నేటి తెలంగాణ. మరి అదే తెలంగాణలో శంకర్ గౌడ్ వంటి కార్మికులు ఎందుకు బలైపోతున్నారు ఈ ప్రశ్న ఇప్పుడు ప్రతి గడపలోనూ వినిపిస్తోంది. శంకర్ గౌడ్ త్యాగం వృధా కాకూడదని, ఆయన ఆశయమే ఆర్టీసీ కార్మికుల గెలుపుకు నాంది కావాలని యావత్ తెలంగాణ కోరుకుంటోంది. జోహార్ శంకర్ గౌడ్.. జోహార్ శ్రీకాంతాచారి!

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

**- నయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**



**నర్సాపూర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** గోమాతను 'జాతీయ ప్రాణి'గా ప్రకటించాలని కోరుతూ 'గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' ఆధ్వర్యంలో సోమవారం నర్సాపూర్ నయబ్ తహసీల్దార్ స్వప్నకు వినతిపత్రం అందజేశారు. దేశవ్యాప్తంగా 5,500లకు పైగా మండలాల్లో ఏకకాలంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక హిందూ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవుకు జాతీయ హోదా కల్పించాలనే డిమాండ్‌ను రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్లకు చేరవేయాలని కోరారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, నాయకులు సురేష్, ఆంజనేయులు గౌడ్, అరవింద్ గౌడ్, వీరప్ప గురూజీ, రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని.. జై గోమాత అంటూ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగించారు.

# ధరల సెగ.. బంకుల వద్ద బారులు

**- నర్సాపూర్‌లో నిండుకుంటున్న నిల్వలు రంగంలోకి పోలీసులు**



**నర్సాపూర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** పెట్రోల్, డీజిల్ ధరలు ఈనెల 29 నుంచి లీటరుకు రూ. 15 నుంచి 20 వరకు పెరుగుతున్నాయనే వదంతులు నర్సాపూర్ పట్టణంలో కలకలం రేపాయి. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని నమ్మి వాహనదారులు సోమవారం బంకుల వద్ద భారీగా బారులు తీరారు. ముందస్తు జాగ్రత్తగా ట్యాంకులు ఫుల్ చేయించుకోవడమే కాకుండా.. బాటిళ్లు, వాటర్ టిన్నుల్లోనూ ఇంధనాన్ని నింపుకోవడంతో రద్దీ పెరిగింది. పరిస్థితిని గమనించిన పోలీసులు రంగంలోకి దిగి పెట్రోల్ సరఫరాను క్రమబద్ధీకరించారు. మరోవైపు ఇంధన ట్యాంకర్లు సమయానికి రాకపోవడంతో నిల్వలు నిండుకుంటున్నాయని బంక్ నిర్వాహకులు చెబుతున్నారు. ధరల పెంపుపై తమకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది 'పానిక్ బయింగ్'తో కృత్రిమ కొరత సృష్టించవద్దని వారు సూచిస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించింది

**సాగునీటి ప్రాజెక్టులతో పచ్చగా మారిన పల్లెలు**

**మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** అసాధ్యమని భావించిన ప్రత్యేక తెలంగాణ సాధనను సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కింది. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రగతికి ప్రతీకగా నిలిచింది. ఆ స్ఫూర్తితో తూప్రాన్ పట్టణంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. రైతు సంక్షేమానికి రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో అండగా నిలిచి, సాగునీటి ప్రాజెక్టులతో పల్లెలను పచ్చగా మార్చిందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందని చెప్పారు.అలాగే కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు చేయూత అందించగా, ఆసరా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులకు భరోసా కల్పించిందన్నారు. కేసీఆర్ కిట్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని పేర్కొన్నారు.తెలంగాణను దేశంలోనే అభివృద్ధి రాష్ట్రంగా నిలబెట్టడంలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మరింత బలంగా ముందుకు సాగుతామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సమతా కాశి రెడ్డి కౌన్సిలర్లు చెలిమెల రాములు, సత్యలింగం, బలేష్ యాదవ్,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల చేతుల్లోనే జనగణన నమోదు ప్రక్రియ

**-తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజని రవీందర్ గౌడ్**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన-2027లో భాగంగా స్వీయ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజని రవీందర్ గౌడ్ సెన్సెస్ అధికారిక వెబ్‌సైట్‌లో స్వయంగా తన కుటుంబ వివరాలను నమోదు చేసి ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 26-04-2026 నుండి 10-05-2026 వరకు ప్రజలు తమ కుటుంబ వివరాలను తామే ఈ వెబ్‌సైట్ ద్వారా సులభంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**- నిరంతర పర్యవేక్షణ అవసరం - కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి**

**-ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి-4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు -**

**-38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ- వేసవి జాగ్రత్తలు తీసుకోండి**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27 :** జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని 38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ చేసే మన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు...మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని.. దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా... తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాల న్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో.. రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని.... ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, తాసిల్దార్ సింధు రేణుక ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రత్నాపూర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన,ఆవుల రాజిరెడ్డి,వాల్దాస్ మల్లేష్ గౌడ్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టా ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అమ్మవారిని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్‌కండేగారి ఆంజనేయులు,పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,సుధీర్ రెడ్డి,రమేష్ గౌడ్, వీరస్వామి గౌడ్,రవీందర్ గౌడ్, కృష్ణ గౌడ్,అశోక్ సాదుల,పెద్ద పులి రవి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు,అల్లీపూర్ సర్పంచ్ కుమార్,ఉప సర్పంచ్ చిన్న కృష్ణ,మండల ఉపాధ్యక్షులు నర్సారెడ్డి, గోప్యా నాయక్,సుధాకర్,వార్డు మెంబర్ కృష్ణ,మోర్చా నాయకులు నాగరాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రైవేట్ బస్సులో అగ్ని ప్రమాదం



**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** మెదక్ జిల్లా మాసాయిపేట్ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం సుమారు 5 గంటల సమయంలో ప్రైవేట్ ట్రావెలర్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి క్షణాల్లోనే పూర్తిగా దగ్ధమైంది. హైదరాబాద్‌కు చెందిన ఈ బస్సును రిపేర్ పనుల కోసం మెదక్‌కు తీసుకువచ్చి, మరమ్మతులు పూర్తయ్యాక తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ఘటన జరిగింది. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే ఘటన సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫైర్ సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# సమతుల్య ఎరువులే భవిష్యత్ వ్యవసాయానికి బలమైన పునాది

**-సరైన ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు సాధ్యం**

**-కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి కుమార్, వ్యవసాయ అధికారి కవిత**



**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామంలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల సరైన వినియోగంపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల అధిక వినియోగం భూమి ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. ముఖ్యంగా భాస్వరం ఎరువులను అధిక మోతాదులో వాడితే నేల నాణ్యత తగ్గిపోతుందని, రైతుల ఖర్చులు కూడా పెరుగుతాయని తెలిపారు. రైతులు జీవ ఎరువుల వైపు మళ్లాలని, నేల సారాన్ని కాపాడేందుకు జనుము, జిలుగు, పిల్లి పెసర, అలసంద వంటి పంటలను వేసి దున్నడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. జీవ ఎరువులు నేలలో ఉన్న పోషకాలను మొక్కలకు సులభంగా అందించేలా సహాయపడతాయని వివరించారు. అలాగే రసాయనిక ఎరువులను పూర్తిగా మానేయకుండా సమతుల్యంగా వినియోగించాలని, దుక్కి సమయంలోనే ఎరువులు వేయాలని, యూరియాను దఫాలవారీగా వాడటం వల్ల పంటలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, వ్యవసాయ అధికారి కవిత, ఏఈఓ రజితతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# తునికి గ్రామంలో బీఆర్ఎస్ జెండా కూల్చివేత

**- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్27:**
మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని తునికి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దె కూల్చివేత ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనపై మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ తీవ్రంగా స్పందిస్తూ, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామాలన్నింటిలో పార్టీ జెండాలను ఎగురవేశారు. అదే సమయంలో తునికి గ్రామంలోని ఎస్సీ కాలనీలో జెండా ఆవిష్కరణకు సిద్ధమవుతున్న వేళ, కాలనికి చెందిన ముగ్గురు వ్యక్తులు జెండా గద్దెను కూల్చివేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ శ్రేణులు భారీగా గ్రామానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, టౌన్ ఎస్ఐ రంజిత్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. పరిస్థితి అదుపులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సార రామ గౌడ్ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా అదే ప్రదేశంలో ప్రతి సంవత్సరం జెండా ఆవిష్కరణ జరుగుతోందని, కావాలనే గద్దెను కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో జెండాలు కూల్చడం సాంప్రదాయం కాదని, అన్ని పార్టీలను పరస్పరం గౌరవించుకోవాలని సూచించారు. రాజకీయ కక్షలు అభివృద్ధిపై చూపాలని, వ్యక్తిగత విభేదాలుగా మార్చకూడదని హితవు పలికారు.అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల శంకర్, ఇతర నాయకులతో కలిసి సిఐకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తునికి సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉపసర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మాణిక్య రెడ్డి, గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి, చల్ల మల్లేశం, అమర్ సింగ్ రాథోడ్, హైమద్, అల్మాయిపేట ఎల్లం గ్రామ అధ్యక్షులు తీగల శంకర్ మాజీ తునికి తదితరులు పాల్గొన్నారు.



# మగ్దూంపూర్ బేతేని ఆశ్రమంలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం

**- పిల్లలకు వైద్య పరీక్షలు,క్రీడా సామగ్రి పంపిణీ**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:**
శివ్వంపేట మండలం మగ్దూంపూర్ గ్రామంలోని బేతేని ఆశ్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలందరికీ వైద్య బృందం ద్వారా పూర్తి స్థాయి మెడికల్ పరీక్షలు నిర్వహించారు.పిల్లల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన సూచనలు,మందులు అందించారు.అలాగే పిల్లల శారీరక అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి,ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ,మండల వైద్యాధికారి సాయి సౌమ్య,ఐసీడీఎస్ సిబ్బంది,అధికారులు ఆశ్రమ పిల్లలతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకుని,ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు.అనంతరం విశేష సేవలు అందిస్తున్న బేతాని



సంరక్షకులు వీరబాబు కు,దొంతి సర్పంచ్,ఉప సర్పంచ్,తదితరులకు డిఎస్పి నరేందర్ గౌడ్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దవంగర, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి:**
పెద్దవంగర మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య గారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించి, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా ఉద్యమ నాయకుడు, రథసారథి కేసీఆర్ గారు 2001లో బిఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. పదుల సంఖ్యలో ఉన్న నేతలతో మొదలైన ప్రయాణం, నేడు లక్షలాది మంది కార్యకర్తల బలంతో ఒక మహాశక్తిగా ఎదిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ ఛైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మండల నాయకులు శ్రీరాం సుధీర్, సర్పంచ్‌లు కుందూరు వెంకన్న, దంతాలపల్లి పరశురాములు, గూగులోతు కవిత, పానుగోతు కవిత, మాజీ సర్పంచ్‌లు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి, చింతల భాస్కర్, సల్లండి సుధాకర్, మాజీ ఎంపీటీసీలు పసులేటి వెంకటరామయ్య, బొడ్డుపల్లి అశోక్, మైలపాక అనిల్, కూకట్ల యాకన్న, కూతురు అనుదీప్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజయ శ్రీనివాస్, సితా నాయక్, షరీబుద్దీన్, సోమిరెడ్డి, గద్దల వెంకన్న, అనపురం రాజు, యాకభిక్షం, లక్ష్మయ్య, రఘులాల్, మాంకాళి యాకయ్య, ధరావత్ రవి మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# తెలంగాణ ప్రజల గొంతుక కేసీఆర్

**-కెసిఆర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదు**

**-మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:**
తెలంగాణ ఆవిర్భావన దినోత్సవ సందర్భంగా శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ,,కెసిఆర్ లేనిదే ఈరోజు తెలంగాణ రాష్ట్రం లేదు అని,కెసిఆర్ అంటేనే తెలంగాణ ప్రజల గొంతుక అని గుర్తు చేశారు,"తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక.. మన గులాబీ జెండా అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని సాధించిన జెండా.. అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా!" అంటూ బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా గులాబీ జెండాను ఎగురవేసి నాయకులందరూ మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.రాములు,ఉప సర్పంచ్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,వార్డు సభ్యులు,పార్టీ పెద్దలు,సీనియర్ నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# రత్నాపూర్‌లో బాధితులకు పబ్బా మహేష్ గుప్త ఆర్థిక సాయం

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:**



శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్.అనంతరం రత్నాపూర్ గ్రామానికి చెందిన దొడ్లే నరసయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని నగదు రూ.4,000,అదేవిధంగా బ్యాగరి సాయిలకు రూ.4,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి,మాజీ సర్పంచ్ శంకర్ శంకర్,యాదగిరి,అశోక్ గుప్తా,రవీందర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**బయ్యారం,,ఏప్రిల్ 27. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి,ప్రొపెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన పథకాలను నాయకులు గుర్తు చేశారు.రైతు బంధు,రైతు బీమా, కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,మిషన్ భగీరథ,కాళేశ్వరం వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని ముందుకు నడిపించాయని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సంకల్పంతో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.